ప్రజాశక్తి
శుక్రవారం 12 మే 2023
8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

టిడ్కో గృహ ప్రవేశాలు ఎప్పుడో?

• మౌలిక వసతులు పూర్తికాక మళ్లీ వాయిదా • లబ్ధిదారుల్లో ఆందోళన



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. ఏడేళ్ల క్రితం గత ప్రభుత్వ హయాంలో మొదలైన గృహాలు ఇప్పటికీ లబ్ధిదారులకు అందలేదు. తాజాగా మరోసారి గృహ ప్రవేశాలు వాయిదా పడటం లబ్ధిదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. టిడ్కో గహాలను ఈనెల 19 వ తేదీన ముఖ్యమంత్రి జగన్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని తొలుత నిర్ణయించారు. ఈ క్రమంలోనే మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తాజాగా గుడివాడలో టిడ్కో ఇళ్లను పరిశీలించారు. వర్షాల వల్ల సభా ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో సీఎం పర్యటనను రద్దు చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే మౌలిక వసతులు కల్పన పనులు పూర్తి కాకపోవడంతో గహప్రవేశాలను అధికార యంత్రం వాయిదా వేసిందనే చర్చ జరుగుతోంది. గుడివాడలోని 8,912 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తామని అధికారులు చెప్పారు. గృహాలను ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తామని గత కొన్ని రోజులుగా చెబుతూ వచ్చారు. జిల్లా ఇన్‌చార్జిమంత్రి ఆర్‌కే రోజా, జిల్లా మంత్రి జోగి రమేష్‌లు జిల్లాకు చెందిన శాసనసభ్యులతో, అధికారులతో ఈనెల 7వ తేదీన జిల్లాపరిషత్ సమావేశపు హాలులో సమావేశం ఏర్పాటు చేసి గుడివాడలో టిడ్కో గిహాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాజాగా సభ ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాయిదా వేసినట్లు మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. గతంలోనూ గతేడాది డిసెంబరు 21వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిడ్కో గృహాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులకు పూర్తవ్వకపోవడంతో గృహప్రవేశాలు వాయిదా పడ్డాయి.

లబ్ధిదారులపై అద్దెల భారం

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పట్టణాలలో టిడ్కో (పట్టణ మౌలిక వసతుల కల్పన సంస్థ) ఆధ్వర్యంలో మూడు అంతస్తుల భవన నిర్మాణాలను గత ప్రభుత్వ హయాంలో చేపట్టారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పురపాలక సంఘాల పరిధిలో గత ప్రభుత్వ (మిగతా 6లో)



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

'జగనన్నకు చెబుదాం' అంతా బూటకం

సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి- నందిగామ: జగనన్నకు చెబుదాం పథకం అంతా బూటకమని, సమస్యలు తెలిసినా తెలియనట్లు ప్రభుత్వం నటిస్తుందని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ విమర్శించారు. నందిగామలోని సుందరయ్య భవనంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎ.కొండూరు మండలంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన 14 మంది ధాన్యం రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ధాన్యం అమ్ముకుంటే రూ.11.40 లక్షలు రెండున్నర సంవత్సరాల క్రితం ఇవ్వాలని తెలిపారు. జగనన్నకు గత రెండున్నర సంవత్సరాల నుండి చెబుతున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, అదేమని ప్రశ్నించిన రైతులపై అధికారులు తిరగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఎన్టీఆర్ జిల్లాలో వేలాది ఎకరాల్లో ధాన్యం, మొక్కజొన్న, పత్తి, మిర్చి, అపరాల పంటలు పూర్తిగా తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయినా, రైతన్నలను ఆదుకోవడంలో అధికారులు, పాలకులు వైఫల్యం చెందారన్నారు. రైతన్నను ఆదుకోవాలని ఆందోళన చేస్తున్నా పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, తక్షణమే బాధ్యత కలిగి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పశ్చిమ కృష్ణా ప్రాంతంలో సుబాబుల్ రైతాంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి (మిగతా 6లో)

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

బాధ్యతాయుతమైన వత్తిలో ఉన్న వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రభుత్వ టీచింగ్ ఆస్పత్రుల పరిపాలనా విభాగానికి చెందిన అధికారులకు విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపరింటెండెంట్లు, మెడికల్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించవచ్చున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో బయోమెట్రిక్ హాజరును దుర్వినియోగం కాకుండా చూడాలని, ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయానికి ఆస్పత్రిలో ఉండాలని సూచించారు. సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు తరచూ ఆస్పత్రులను తనిఖీ చేయడం వల్ల మంచి సత్ఫలితాలు ఉంటాయన్నారు. డ్రగ్ స్టోర్‌లో మందులు, సర్జికల్ ఐటమ్స్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, సర్జికల్స్ కోసం రూ.200 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. పారిశుధ్యం, సెక్యూరిటీ వంటి ఆస్పత్రి నిర్వహణ పనులను పర్యవేక్షించేందుకు విశ్రాంత అధికారులను నియమించేలా ప్రభుత్వానికి ప్రతిపాదన చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 48 వేల మందికిపైగా వైద్య సిబ్బందిని నియమించిందని, ఆస్పత్రుల్లో శాంక్షన్ అయిన ఏ ఒక్క పోస్టు ఖాళీగా ఉండకూడదని అన్నారు. ప్రభుత్వ వైద్య (మిగతా 6లో)



మాట్లాడుతున్న కృష్ణబాబు, హాజరైన అధికారులు

అవనిగడ్డ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), అవనిగడ్డ

ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎన్నో విద్యా కుసుమాలు ఈ ఏడాది పరిమళించాయనీ, పదోతరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి తోటివారికి ప్రేరణగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రశంసించారు. గురువారం కృష్ణాజిల్లా కలెక్టర్ ఛాంబర్ వద్దకు జిల్లా విద్యాశాఖధికారిణి తాహెరా సుల్తానా పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీసుకువచ్చారు. అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుల ప్రేమ్ సాయి(592/600), బావిశెట్టి కావ్యశ్రీ (586/600)లను . ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ అభినందించారు. చదివే సత్తా, శ్రద్ధాశక్తులు ఉంటే ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా విధానం,సుశిక్షితులైన ఉపాధ్యాయులతో చక్కని బోధన అందుబాటులో ఉంటోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల లంకా శ్రీనివాసరావు, బావిశెట్టి లక్ష్మణరావు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ రాజాబాబు

కృష్ణ సుందరరావుకు కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆకస్మికంగా మరణించిన యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందరరావుకు పలువురు యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు కన్నీటి వీడ్కోలు పలికారు. బుధవారం ఉదయం మరణించిన కృష్ణసుందరరావు భౌతిక కాయాన్ని సందర్శనార్థం గురువారం ఉదయం నగరంలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఉంచారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని వారి భౌతిక కాయం సందర్శించి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కేరళ నుంచి ఫోన్ ద్వారా నివాళులర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావ, మాజీ శాసన మండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్, కె.ఎ.ఉమామహేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, ప్రజా సంఘాల బాధ్యులు సి.హెచ్.బాబూరావు, డి.వి.కృష్ణ, యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, కె.సంజీవరెడ్డి, ఎం.కృష్ణయ్యతోపాటు పలువురు ఉపాధ్యాయ ఉద్యమ నేతలు సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఏ.కె.ఎస్. ఒక ఉద్యమ నాయకుడే కాక ఒక మంచి మనిషి అన్నారు. ఒక మంచి సోషల్ టీచర్ అని పేర్కొన్నారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ మంచి మనసున్న ఉపాధ్యాయుడిని (మిగతా 6లో)



కృష్ణసుందరరావుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిపిఎం నాయకులు బాబూరావు, డి.వి.కృష్ణ, యుటిఎఫ్ నేతలు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఆందోళన



మైలవరంలో...



నందిగామలో...

ప్రజాశక్తి-మైలవరం : భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జి.కొండూరు మండలం వెలగలేరు లో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్రగుంట కోటయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం పని చేయనీకుండా సర్క్యులర్ నెంబర్ 1214 ఇచ్చిందన్నారు. బోర్డు నిధులు వాడుకుంటూ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందన్నారు.వేలాది మంది కార్మికులు సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకుని గుర్తింపు కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. నిర్మాణ కార్మికులకు పనులు తగ్గిపోయి పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని,దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాకోబు, తిరుపతిరావు, అశోక్, రవి, శివాజీ,సత్యానందం, బాబురావు,పార్వతి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందిగామ :** కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ పట్టణంలో 18 వ వార్డులో గురువారం ఉదయం భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. తక్షణమే ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు పని చేయించి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కరించాలని కోరారు. పథకాలు నిలిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ 12 14న ఉపసంహరించు కోవాలన్నారు. ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కాలర్షిప్ గహ నిర్మాణ లోన్లు వంటి పథకాలు అమలు చేయాలని కోరారు. ఇసుక సిమెంట్ స్టీల్ తదితర నిర్మాణం మెటీరియల్ ధరలు తగ్గించాలన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సయ్యద్ ఖాసిం, ఉప్పు హనుమంతరావు , ఉప్ప శీను పేర్న గంగాధరరావు, చంద్ర పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి


మృతుడు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వేదాద్రి గ్రామంలో గురు వారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన గ్రామంలో తేజావత్ నాగేశ్వరరావు కరెంట్ పనిచేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. మతుని తండ్రి కష్ణ ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బికరెంట్ షాక్ తో తేజవత్ నాగేశ్వరరావు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను వెళ్లి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా వారిని ఆదుకుంటామని తెలిపారు.



కొనసాగుతున్న అన్నదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ అధ్వర్యంలో నిర్విరామంగా 311 రోజులుగా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ లో అన్న దాన మహా యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతుంది. టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ 311 వ రోజు గురువారం అన్న క్యాంటీన్ లో 698 మంది కడుపునిండా భోజనం చేసినారు. టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ అన్నా క్యాంటీన్ లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకష్ణ, పద్మనాభుని కుటుంబరావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, గుండ్ల కష్ణారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్, ఎం శ్రీనివాసరావు, కుంభ కోటి, సూరా సతీష్,వేట వెంకయ్య, సర్వేపల్లి శ్రీను పాల్గొన్నారు.

కృష్ణానదీ జలాల సరఫరాపై సమావేశం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు పట్టణానికి ఫెర్రీ ఘాట్ నుం డి కష్ణా నదీ జలాలు సరఫరా చేసే ఎఎల్ఎల్ ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు తిరువూరు నగర పంచాయతీ కమిష నర్ బాలకష్ణ కార్యాలయంలో గురు వారం రివ్యూ నిర్వహించారు. ప్రాజెక్ట్ పనులు పురోగతిపై కమిటీ సభ్యులతో కమిషనర్ చర్చించారు. తిరువూరు పట్టణ ప్రజలకు వీలైనంత త్వరగా నీటి ఎద్దడి తీర్చడానికి అధి కారులు అంద రూ సమిష్టిగా కషి చేయాలని తెలిపా రు. పైప్ లైన్ కోసం రోడ్డుపై తవ్విన గుంటలను త్వరగా పూడ్చి రోడ్డు మర మ్మత్తులు పనులు కూడా చేయవల సిందిగా ఆదేశించారు. ఈసమావేశం లో పబ్లిక్ హెల్త్ ఏఈఈ కష్ణబాబు, నగర పంచాయతీ ఇన్ ఛార్జ్ ఎఈ నాగుల్ మీరా, పిఎం యు అధికారులు, మెగా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిదులు పాల్గొన్నారు.



తారు రోడ్డు ధ్వంసం



ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టు ముక్కల నుండి వీరులపాడు మండలం నరసింహారావుపాలెం కు వెళ్లే రోడ్డును 200 అడుగుల మేర పలువురు వ్యక్తులు తారు రోడ్డును ధ్వంసం చేశారు. ఇప్పటికే రోడ్డు అక్కడక్కడ గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. దీని నిర్మాణానికి నిధులు మంజూరైన గుత్తేదారులు ముందుకు రాలేదు. గొట్టుముక్కల సమీపంలో వే బ్రిడ్జి ఎదురుగా 200 అడుగుల మేర తారు రోడ్డును ప్రోక్లైన్ తో తీసి తారును రోడ్డు పక్కన పడవేశారు. గతంలో కూడా పలువురు రోడ్డును పగులగొట్టి రెండు చోట్ల తూములు వేశారు. ఇప్పటికే అక్కడ వర్షం పడితే వాహనాలు వెళ్ళలేని పరిస్థితి. ఇప్పుడు ఏకంగా తారు నే తీసివేయడంతో రోడ్డు మట్టి రోడ్డుగా మారిపోయింది ఏ కొద్దిపాటి జల్లులు కురిసినా రోడ్డుపై పాదచారుల సైతం నడవలేని స్థితి. ఇంత జరుగుతున్న జిల్లా పరిషత్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు తప్ప అడ్డగోలుగా రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని జెడ్పి డిఇఇ దష్టికి తీసుకువెళ్లినట్టు నరసింహారావు పాలెం మాజీ సర్పంచ్ బొమ్మిశెట్టి భాస్కరరావు, సర్పంచ్ దుర్గాదేవి తెలిపారు ఈ రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయకపోతే కంచికచర్ల నుండి నరసింహ రావు పాలెం కు వెళ్లే అవకాశం లేకుండా పోతుందన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మైలవరం : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు,ఇల్లు మంజూరు చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యు లు వసంత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.జి కొండూరులో గురువారం వైయస్సార్ జగన్ అన్న కాలనీలో పేదల ఇళ్ల నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్ల నిర్మాణాలు పూర్తయ్య కొద్దీ పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.సొంతిల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న ఎంతోమంది సొంత ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అభివృద్ధికి,పేదల ఆత్మగౌరవానికి సూచికలుగా జగనన్న కాలనీలో నిలుస్తున్నాయన్నారు.ఈ


కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయం నందు నాలుగవ రోజు గురువారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం కార్యక్రమంలో కథలు చదివించడం, కథలు విద్యార్థులచే చేపించడం జరిగింది. తదుపరి కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరావు విద్యార్థులకు తెలుగు వ్యాకరణంలో వర్ణమాల గూర్చి వివరించారు. చంద్రశేఖర్ చిత్రలేఖనం నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిని శ్రీమతి ఆలేటి ప్రభ మరియు గ్రంధాలయ సిబ్బంది శ్రీమతి జె శ్యామల, సత్యవతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గంపలగూడెం :** మండలంలో వేసవి విజ్ఞాన శిబిరాలు మూడవరోజు కొనసాగాయి. గంపలగూడెం పెనుగొలను గ్రామాలలో గల గ్రంథాలయాల్లో ఈ శిబిరాలు జరగగా, హాజరైన విద్యార్థులకు పంచతంత్ర కథలు, చదివించినట్లు తెలిపారు. ఎక్కాలు, లెక్కలు ఎలా సులువుగా, నేర్చు కోవాలో ఉపాధ్యాయులు టి నాగరాజు వివరించినట్లు వివరించారు. గంటల తరబడి విద్యార్థులు నీడ కిందనే మానసిక ఉల్లాసం పెరిగినట్లు గ్రంథాలయాల ఇన్చార్జులు జ్యోతిర్మయి, సుంకర నాగేశ్వరరావు,తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: హెచ్ఐవి బాదిత పిల్లలకు పోస్టర్ కేర్ ను దాతల సహకారంతో కొనసాగిస్తున్నట్లు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. గురు సముద్రాల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సముద్రాల గౌతం వితరణతో ఐదుగురు బాలలకు పౌష్టికాహారం అందజేసినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్యను పెంచనున్నట్లు తెలిపారు. పుట్టినరోజులు, పెళ్లిరోజులు, వేడుక జరుపుకునే వారు సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఔట్రిచ్ వర్కర్ రుక్మిణి, శ్రేయస్సు కోటేశ్వరరావు, వాలంటీర్ బుపతిరాజు, శ్రీ లక్ష్మీ వినూష, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోలేటి సుబ్బారావుకు పరామర్శ

ప్రజాశక్తి నందిగామ : నందిగామ పట్టణంలో ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న వైసీపీ కార్యకర్త పదో వార్డు ఇంచార్జ్ కోలేటి సుబ్బారావు , నందిగామ నెహ్రూ నగర్ లో 14వ వార్డు నందు అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త చావా చిట్టిబాబును ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ గురువారం పరామర్శించారు.ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

ఆలయ ప్రతిష్ఠామహోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని ధనంబోర్డ్‌లో నూతనంగా నిర్మించబడిన అడిగొప్పుల నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ పోతురాజుల ప్రతిష్ట మహెూ త్సవం కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.


ప్రతిష్ఠామహోత్సవంలో పాల్గొన్న ఉదయభాను



అంతర్గత రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు గ్రామంలో అంతర్గత రహదార్ల అభివృద్ధికి జడ్పీటీసీ కె. సువర్ణరాజు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శీలం రంగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, సచివాలయ కన్వీనర్ పరిమి సింధూర , పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్ , సొసైటీ బ్యాంక్ చైర్మన్ బొప్పన కష్ణ, వైస్ ప్రెసిడెంట్ అంకం రామకష్ణ, గ్రామ పెద్దలు అరవపల్లి భద్రయ్య,సచివాలయ కన్వీనర్లు పరిమి విష్ణు, బొగ్గవరపు రాజేంద్రప్రసాద్ , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

● కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డా. అపరాజితా సింగ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్ర అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యావ్యవస్థ, నాడు నేడు, ధాన్యం, మొక్కజొన్న సేకరణ, రీ సర్వే, పేదలందరికీ ఇళ్ళు, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరి చదువుకోవాలని, ఏ ఒక్కరు డ్రాప్ అవుట్ గా మిగిలి ఉండరాదని, జిల్లాస్థాయి నుండి గ్రామ సచివాలయ స్థాయి వరకు సంపూర్ణ పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పక్కాగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులుకాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వచ్చే సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేవిధంగా మంచి విద్యాబోధన చేయాలన్నారు. పదవ తరగతిలో 550 మార్కులు పైన వచ్చిన పేద విద్యార్థులను ప్రైవేట్ కళాశాలలో కూడా చేర్పించాలని, వారికి విద్యా పరమైన రాయితీలు అందేలా చూడాలని సూచించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో కూడా 25 శాతం ఖాళీలు ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులతో భర్తీ అయ్యేలా దృష్టి సారించాలన్నారు. నాడు-నేడు పథకం కింద 331 పాఠశాలలో అభివృద్ధి పనులు గణనీయమైన పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 14 మొక్కజొన్న సేకరణ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, 950 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను రైతుల నుండి సేకరించడం జరిగిందన్నారు. ఇంకా మొక్కజొన్న సేకరణ ముమ్మరంగా చేపట్టి. రైతులను అన్ని విధాల ఆదుకో వాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు, డి ఎల్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసీల్దార్లు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

విదేశాల్లో చదువుకునే వారికి సదవకాశం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా విదేశాలలో చదువుకుని ఉన్నత స్థానానికి చేరాలనుకునే పేద విద్యార్థులు "జగనన్న విదేశీ విద్యా దీవెన" ద్వారా ఆర్థికసహాయం పొందాలని ఎమ్మెల్యే వంశీ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పేద విద్యార్థులు తమ ఆశయాలను సాధించ ుకుని ఉన్నత స్థానాలు చేరుకోవాలని అన్నారు. ఈనెల 31 వ తేదీ లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరుపేదల పిల్లలు సైతం కార్పోరేట్ పాఠశాలల్లో చదువుకోవాలనే కలలను నెరవేర్చే నిమిత్తం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం అడ్మిషన్లను ఉచితంగా కేటాయించాలనేది ప్రభుత్వ ఆదేశమని, దానిని పేద తల్లిదండ్రులు ఆన్‌లైన్ లింక్ ద్వారా దరఖాస్తు చేసుకుని తమ ఆశయాలను సాకారం చేసుకోవాలని తెలిపారు.

ఎన్‌యుజె నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా కృష్ణప్రసాద్ నియామకం

ప్రజాశక్తి-కోడూరు :నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా)న్యూఢిల్లీ సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా దివిసీమకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, "పెన్"రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు సింహాద్రి కృష్ణప్రసాద్ నియమితులైయ్యారు. ఈ పదవీకాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుంది. ఈమేరకు బుధవారం న్యూఢిల్లీ లోని కేంద్ర కార్యా లయం యూనియన్ సెక్రటరీ జనరల్ సురేష్ శర్మ నుంచి నియామకపత్రం జారీ చేసారు. సింహాద్రి గతంలో కూడా ఐఎఫ్ డబ్ల్యు జె లో రెండు పర్యాయాలు నేషనల్ కౌన్సిల్ సభ్యుడుగా సేవలు అందించారు. కృష్ణప్రసాద్ ఎన్ యు జె నేషనల్ కౌన్సిల్ మెంబర్ గా నియమితుడైన సందర్భంగా పలువురు మీడియా సహచరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. జర్నలిజంలో మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

15న మేధ హై-టెక్ సిటీలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి - గన్నవరం,మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదిన రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం విమానాశ్రయంకు ఎదురుగా ఉన్న మేధ హై-టెక్ సిటీ ఆవరణలోని ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు, ఏదైనా ఆర్ట్స్, సైన్స్ గ్రూప్స్ లలో డిగ్రీ, కంప్యూటర్ టైపింగ్ స్కిల్స్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ గల నిరుద్యోగ యువతీ యువకులు ముందుగా https://cb.gl/pret రిజిస్ట్రేషన్ లింక్ నందు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకావాలన్నారు. రెజ్యూమ్, విద్యార్హత ధవీకరణ పత్రాలు, ఆధార్ కాపీలతో రిక్రూట్మెంటుకు హాజరు కావచ్చన్నారు. మరిన్ని వివ రాలకు 9666615539, 9908833350 సంప్రదిం చాలని తెలిపారు.

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఉపాధి కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్లనపూడి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మండల పరిధిలోనిమంగళాపురంలో మంగళవారం మహాత్మ జాతీయ ఉపాధి కూలీల హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు . ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాదికి రెండు వందల రోజులు ఉపాధి పథకం ద్వారా కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు రోజుకు 600 రూపాయలు వేతనం అందించాలని కోరారు. వేసవిలో పనులు చేసే చోట కూలీలకు టెంట్ ఏర్పాటు చేయాలని, కూలీలకు మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని సూచించారు. ఈ నెలలో ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ



మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, ఉపాధి కూలీలు చోరగుడి బోసు కుంభ శ్రీరామమూర్తి,గంజాల బాబురావు, పామర్తి నాగరాజు గోరిపర్తి సోమయ్య,డొక్కు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం : జ్ఞాన సముపార్జనకు ఎన్నో మార్గాలు ఉన్నాయని, అన్నింటిలో పుస్తక పఠనం ఉత్తమమైన మార్గమని దానిపై దృష్టి పెట్టాలని గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని గ్రంథాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పిటీసీ సభ్యురాలు ఎలిజబెత్ రాణి అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా విద్యార్థినీ విద్యార్థుల నుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాన్ని చక్కగా మీరు ఉపయోగించుకోవాలని, పుస్తక పఠనం, కథలు చెప్పడం, కథలు వినడం, వివిధ విభాగాలలో నైపుణ్యాలను వృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఇంటర్ నెట్ నుండి మనకు లభ్యం అయ్యే సమాచారం అంతా పుస్తక పఠనం ద్వారా సంపాదించిన సమాచారం మాత్రమే అని మనం గుర్తించి పుస్తక పఠనం పై విద్యార్థులు దృష్టి పెట్టాలని సూచించారు. లైబ్రేరియన్ కొలకలూరి కపానందం, గ్రామ పంచాయతీ కార్యదర్శి పొట్లూరి మురళీ కృష్ణ పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయం వద్ద గురువారం విద్యార్థులకు కథలు చదివించుట, బొమ్మలు గీయుట నేర్పించారు. విద్యార్థుల అమ్మమ్మ, తాతయ్య చెప్పిన కథలు విద్యార్థులచే చెప్పించి అవగాహన పెంచారు. ఇంజనీరింగ్ విద్యార్థులచే భూమి దానిపై ఉన్న నీరు శాతం, భూభాగ శాతం గురించి వివరించారు. గ్రంథాలయ అధికారిని టి.వాణి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు గురువారం మానికొండ సుధారాణి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు కొసరాజు బాపయ్య చౌదరి, వై పి సి ప్రసాద్, ఫణి గోపాల్, జంగం మోహన్ రావు, రవికుమార్, వెంకట్రావు, బాపయ్య, రవీంద్ర, చాపరాల రాజా పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రైతులను ఆదుకోవాలసిన రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లను దళారులు గా మార్చి రైతులను దోపిడీ చేస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు ఆరోపించారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా మరియు పెడన నియోజవర్గ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో గురువారం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత పది రోజుల క్రితం అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముంపు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా నిలిచారని దీంతో జగన్మోహన్ రెడ్డి భయపడి ఆగమేఘాలపై పలుచోట్ల ధాన్యం సేకరించినప్పటికీ ఇంకా 40 నుంచి 50 శాతం పంట కల్లాలోని ఉందని రైతులు వద్ద ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రామకృష్ణ , రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర , జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ , జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరు పల్లి గణేష్ పాల్గొన్నారు.



పంటలు దెబ్బతిన్న రైతులకు న్యాయం చేస్తాం : ఏడీఏ

ప్రజాశక్తి-గన్నవరం : ముస్తాబాద్ గ్రామంలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గన్నవరం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. సునీల్, గన్నవరం మండల వ్యవసాయ అధికారి తేజస్వి గురువారం పరిశీలించారు. సునీల్ మాట్లా డుతూ పంటలు నష్టపోయిన రైతులందరికి న్యాయం చేస్తామని అన్నారు. జొన్న పంట 33 కంటే ఎక్కువ శాతం నష్టం వాటిల్లిన పంటలను పంట నష్టం కింద నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ రాఘవరావు, షేక్ నవాబ్ జాని, సయ్యద్ ఖాజ, రైతులు పాల్గొన్నారు.

నేడు ఉల్లిపాలెంలో మహాకుంభాభిషేకం

ప్రజాశక్తి-కోడూరు : ఉల్లిపాలెం గ్రామంలోని శ్రీమన్నారాయణ స్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం జరిగే మహా కుంభాభిషేక ముహూర్తం ఉదయం 7 గంటలకు నిర్ణయించినట్లు శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి తెలిపారు. ఆలయం వద్దకు భక్తులు ఉదయం 5 గంటలకే చేరుకోవాలని పిలుపునిచ్చారు. 9 గంటల 24 నిమిషములకు భీష్మ ఏకాదశి మండపాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం శ్రీ భూ సమేతుడైన శ్రీమన్నారాయణ స్వామి కళ్యాణం జరుగుతుందని ఆలయం వెనుక ఉన్న విశాల ప్రదేశంలో ప్రత్యేక 20 కౌంటర్లతో లక్ష మందికి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు స్వామీజీ తెలిపారు. ఉల్లిపాలెం గ్రామంలో శుక్రవారం శ్రీమన్నారాయణ స్వామి వారి ఆలయం వద్ద జరుగు మహా కుంభాభిషేకానికి, లక్షమందికి అన్న సమారాధనకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అవనిగడ్డ సీఐ జి.శ్రీనివాస్ తెలిపారు. ఉల్లిపాలెం గ్రామం వద్ద ట్రాఫిక్ నియంత్రణ బందోబస్తు ఏర్పాట్లను సీఐ పరిశీలించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్ పర్యవేక్షణలో 4గురు సిఐలు, 8మంది ఎస్ఐలు, 170 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలు అరికట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్లో ప్రభుత్వ నిబంధనలు తుంగలతొక్కి ఎటువంటి అనుమతులు లేకుండా వేసవి కాలంలో ధనార్జనే ధ్యేయంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం నాయకులు పడమట నరేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు చిల్లర రాజేష్ అన్నారు. ఈ శిక్షణా తరగతుల వల్ల విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. విద్యార్థి యువజన సంఘం నాయకులు పలుమార్లు విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమని, ఇపటికైన విద్యాశాఖ ఉన్నాత అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టాలని, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ ప్రభుత్వ నిబధనలను పాటించని విద్య సంస్థల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అత్యుత్తమ ప్రతిభకు ఉత్తమ ప్రతిభా పురస్కారం



ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామ పంచాయతీ పరి ధిలోని స్వతంత్రపురం గ్రామం లో గల శ్రీ చామర్తి ప్రకాశరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో అత్యు త్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాలలో మండలంలో 577 మార్కులతో ప్రథమంగా నిలిచిన స్వతంత్రపురం గ్రామానికి చెందిన జరుగు గిరిబాబు కుమారుడు జగదీష్ కు జిల్లా విద్యాశాఖ అధికారిని తహరా సుల్తానా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందించారు. గురువారం బందర్ లోని డీఈఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కోడూరు లోని ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థితోపాటు అతడి తండ్రి గిరిబాబుకు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవి రమణను డీఈవో, విద్యాశాఖ అధికారులు శాలువాను కప్పి జ్ఞాపికను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మండలాధికారులు ప్రజాప్రతినిధులు వీరిని అభినందించారు.

ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-మైలవరం : ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పానం ఆనంద్ రావు డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తగూడెం, మంగాపురం గ్రామాల్లో గురువారం ఉపాధి కూలీలు వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు సకాలంలో బిల్లులు ఇవ్వటం లేదని, పని దినాలను తగ్గిస్తున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో వేసవిలో పని ప్రదేశాలలో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని వివరించారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పనిని పూర్తిగ రద్దు చేయాలని చూస్తుందని, దీనిలో భాగంగానే బడ్జెట్లో కోత పెడుతూ, మౌలిక సదుపాయాలను పూర్తిగా ఎత్తివేసింది అన్నారు. ఉపాధి పనికి సంబంధించి చట్టంలో పొందుపరిచిన వాటిని అమలు చేయాలని, ఒక జాబు కార్డుకి 100 రోజులు పనిని 200 రోజులకు పెంచాలని, ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, వేసవిలో రెండు పూటలా పనిని రద్దుచేసి ఒక పూటే పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17వ తేదీన విజయవాడలో పిడి కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ఉపాధి కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



మైలవరంలో...



చందర్లపాడులో...

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు లంక వెంకటేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఇంజమూర్ నాగమణి,రైతు సంఘం నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, మేట్లు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చందర్లపాడు** : మండలంలోని చందర్లపాడు, కొడవటికల్లు, పొక్కునూరు, గ్రామలలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్ పరిశీలించారు.ఉపాధి హామీ పనులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు పూటల పని రద్దు చేయాలని, సమ్మర్ అలవెన్స్40% ఇవ్వాలని,100 రోజులు పూర్తి చేసిన కుటుంబానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం పని చూపాలని, గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా పని కల్పించాలని, పనిచేసే చోటా కనీస సౌకర్యాలైన టెంట్, నీళ్ల, మెడికల్ కిట్టు ఇవ్వాలన్నారు. నీళ్ళకు పది రూపాయలు, గునపం సానకు 50 రూపాయలు ఇవ్వాలని, ఆన్లైన్లో మస్తర్ రద్దుచేసి పాత పద్ధతిని అమలు చేయాలని, వారం వారం ప్లేస్ స్లిప్ లు ఇవ్వాలని క్షేత్రస్థాయి మేట్లకు స్మార్ట్ ఫోన్, ఐదు రూపాయలు పారితో ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.కె హస్సాన్, పొక్కునూరు గ్రామంలో మెట్ లు కటుకూరు నాగేశ్వరరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, కొడవటికల్లు గ్రామంలో మెట్ లు అరగెల శివనాగరాజు, గుడిపాటి అబ్రహం,అరిగెల శివకష్ణ సాయి ఫీల్డ్ అసిస్టెంట్ చావల యలమందరావు పాల్గొన్నారు.



వీరులపాడు మండలంలో పడిపోయిన భారీ మర్రిచెట్టు

కంచికచర్లలో భారీ వర్షం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలంలో గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి ఎండతీవ్రత తో పాటు తీవ్ర ఉక్కపోతకు జనం అల్లాడిపోయారు. సాయంత్రం 5 గంటలు దాటిన ఎండ వేడి తీవ్రత తగ్గలేదు. ఇలాంటి తరుణంలో 6 గంటలు దాటిన తర్వాత ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు మెరిసాయి. ఈదురు గాలులకు కొన్ని చోట్ల చెట్లు నేలకొరిగాయి. చెత్తాచెదారం, దుమ్ము ధూళి లేచి వీధులు నిండిపోయాయి. తర్వాత భారీ వర్షం కురిసింది. అప్పటివరకు ఎండ తీవ్రత, ఉక్కపోతకు అల్లాడిన జనం, వాతావరణం ఒక్కసారిగా తెల్లబడటం తో ఉపశమనం పొందారు. **ప్రజాశక్తి-వీరులపాడు** : మండలంలోని అల్లూరు,జుజ్జూరు గ్రామంలో భారీ వర్షానికి భారీ మర్రిచెట్టు నేల వాలింది. మర్రి చెట్టు రోడ్డుపై పడటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో స్థానిక యువకులు స్పందించి రోడ్డుపై కూలిపోయిన చెట్లను వెంటనే తొలగించారు. భారీ వర్షాలతో మండలంలో పలు గ్రామాల్లో మామిడి మొనగా మొక్కజొన్న రైతులు అకాల వర్షం వల్ల భారీగా నష్టం వాటిల్లింది. అధికారులు స్పందించి ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు



పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి : దేవినేని

ప్రజాశక్తి-మైలవరం : అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులను పూర్తిగా ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. జి కొండూరు మండలంలోని గడ్డమడుగు గ్రామంలో మొక్కజొన్న,ధాన్యాన్ని, మిర్చి పంటలను గురువారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు వేల కోట్ల రూపాయల ధరల స్థిరీకరణ నిధి,4వేల కోట్ల రూపాయల విపత్తు నిర్వహణ నిధి ఏమైందని ప్రశ్నించారు. అకాల వర్షాలకు అన్నదాతకు జరిగిన నష్టానికి ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఎక్కడ అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్ జలాలు నవంబర్ 15కి ఇవ్వాల్సి ఉంటే, ఆ నీరు ఇస్తే రైతులు పంటలు వేస్తారని ఇప్పటివరకు సాగర్ జలాలను కూడా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆలయ పున:ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత భక్తాంజనేయ స్వామి ఆలయ పున ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సభ్యులు సామినేని ఉదయభాను ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధ్భంగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం సామినేని ఉదయభానుకి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు.



సుందరరావు చిత్రపటం వద్ద నివాళులరిస్తున్న దృశ్యం

సుందరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-తిరువూరు : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి, ఉపాధ్యాయ ఉద్యమానికి ఎనలే ని కృషి చేస్తూ వత్తికి సేవలందించిన మహెూన్నత సేవకుడు అక్కినేని కృష్ణ సుందరరావు అని, ఆయన అకాల మతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని యూటీఎఫ్ నేతలు కొనియాడారు. స్థానిక యూటీఎఫ్ కార్యాల యంలో కృష్ణ సుందరరావు మతికి సంతాప సభ నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎం.శ్రీనివాస్, ఎన్. ముత్తయ్య, ఇ.వి.భరతకుమారి, ఆర్.వినయ్ కు మార్, ఎన్.వెంకటేశ్వర్లు, కె.మోహ నరావు, ఎం.బాలరాజు, ఎస్.కె.బాజీ, ఎం.రామకష్ణ, ఎం. వెంకటేశ్వరరావు, ప్రియదర్శిని, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా, శిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



ప్రజాశక్తి - నందిగామ : మహిళా, శిశు సంరక్షణకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన అంగన్వాడి కార్యకర్తలకు శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ గురువారం రాత్రి నియామక పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థలో సమూల మార్పులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్ వాడీ లకు వేతనాలు పెంచిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని తెలిపారు. అంగనవాడి కేంద్రాలకు నూతన భవనాలను నిర్మించడంతో పాటు ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. అంగన్ వాడీ కార్యకర్తలు గ్రామాలలో తిరుగుతూ గర్భిణీలు, బాలింతలను గుర్తించి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ పి.కష్ణకుమారి, సీనియర్ అసిస్టెంట్ జెస్సి, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్ లో జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం సేవా కార్యక్రమంలో భాగంగా 19వ రోజు గురువారం కాకుమాను రాజు (బ్యాండ్ కంపెనీ రాజు) దంపతుల సహకారంతో ఉచితంగా చల్లటి ఆయుర్వేద మజ్జిగ 2500 మందికి అందజేశారు. సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా మజ్జిగ, ఐస్క్రీమ్ కప్పులు, రస్నా, నిమ్మరసంను ఎండ వేడిమి నుండి బాట సారులు పాదచారులు ప్రయాణి కులకు ఉపశమనం పొందేందుకు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, ప్రతి నిధులు యేశాల సీతారామమూర్తి, భారత జగన్, జల్లా తిరుపతిరావు, కుప్పడపు సురేష్, యలదండి శ్రీనివాసరావు, బొట్ల వీరభద్రం, రఘునాథ్, పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో ఊరచెరువు సుందరీకరణ

- ఎంఎల్ఎ సామినేని ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఊర చెరువును ఖమ్మం లకారం మాదిరిగా 10 కోట్ల రూపాయలతో పట్టణంలోని ఊర చెరువును అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం విజయవాడలోని ఆర్కి టేచ్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రమేష్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పట్టణంలోని ఊరచెరువును పరిశీలిం చారు. అంతరం విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. దానిలో భాగంగా ఉర చెరువునంతా ప్రక్షాళన చేసి సుందరీకారంగా తీర్చిదిద్దునున్నట్లు తెలియజేశారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్, ఖమ్మంలోని లకారం మాదిరిగా చెరువు చుట్టూతా గ్రీనరీ, వాకింగ్ ట్రాకు, లైటింగ్, బోటు షికారు, ఓపెన్ జిమ్ తదితర హంగులతో చెర్వు ను అభివద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చెరువుని అభివద్ధి చేయనున్నట్లు తెలియజేశారు. అందుకు సుమారు 10 కోట్ల రూపాయలు వ్యయం కానున్నదని, అందుకు తమ వంతు సహకారంగా అల్ట్రాటెక్ వారి సి ఎస్ ఆర్ నిధుల నుండి కోటి రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రెండు కోట్ల రూపాయలు కేటాయిం చడంతో గత మూడు నెలల నుండి వేగవంతంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘ వేంద్ర, వైస్ చైర్మన్ లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్ ఖాన్, యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవాని ప్రసాద్, కౌన్సిలర్ తన్నీరు నాగేంద్ర, నాయకులు జన్ భాషా, జి వి డి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఊరచెరువును పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఉదయభాను

మంత్రిని కలిసిన డిఎస్‌పి మాధవరెడ్డి

ప్రజాశక్తి-పెడన

ఇటీవల పోలీసు శాఖలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా మచిలీపట్నం నూతన డిప్యూటీ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ గా బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన శ్రీ మాధవ రెడ్డి గురువారం మంత్రి జోగి రమేష్ ని పెడన పట్టణంలోని వారి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్‌కు డిఎస్‌పి అభినందనలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలో కొనసాగాలని అభిలాషించారు. యువ నాయకుడు జోగి రాజీవ్ పాల్గొన్నారు.



వైభవంగా ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-కోడూరు

నాగాయలంకలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. నూతన ఆలయంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహాలు, ఉపాలయాల్లో శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, కాల భైరవ విగ్రహాలు, జీవ ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం శోభాయమానంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూషడపు నిరంజనరావు - శివ సత్యవతి దంపతులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. సీఐ శ్రీనివాసు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు.





విద్యార్థులను అభినందిస్తున్న తాహేరా సుల్తానా

ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రతిభకు పదను

జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా), అవనిగడ్డ

విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికితీసేది ప్రభుత్వ పాఠశాలలేనని, దానికి తార్కాణమే ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలితాలే నిదర్శనమని జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కుల సాధించి మంచి ప్రతిభ కనబరిచి 592 నుండి 575 వరకు మార్కులు సాధించిన 25 మంది విద్యార్థినీ విద్యార్థులను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యాశాఖ సమావేశాలలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇందుకు కారణమైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యార్థులు మంచి నడవడిక, క్రమశిక్షణ అలవర్చుకుంటారన్నారు. విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దగల సామర్థ్యం ప్రభుత్వ పాఠశాలలకే ఉందన్నారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో సమిష్టి కృషితో మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలిచామన్నారు. ఇందుకు సహకరించిన, కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అలాగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్న విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు,ఆయా మండలాల మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం ఉపయోగకరం

ప్రజాశక్తి-ఉయ్యూరు

గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు ఎంతో ప్రయోజన కరమని తెలుగు ఉపాధ్యాయురాలు కె.సుజాత అన్నారు. ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు తెలుగు పద్యాల విశిష్టతను తెలియజేసి కంఠస్తం చేయించారు. వేసవి విజ్ఞాన శిబిరం ఉద్దేశాన్ని గ్రంథాలయ అధికారి బి.రమణి తెలిపారు.

ఫస్‌ఎయిడ్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు ఆర్టీసీ డిపో కండక్టర్లకు గ్రేస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫస్ ఎయిడ్ కిట్లు గురువారం అందజేశారు. విధినిర్వహణలో ఉన్న ప్రతి కండక్టర్ వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలన్న ఉద్ధేశంతో గ్రేస్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేశామని, అనుకోకుండా జరిగే ప్రమాదాల్లో గాయపడిన ప్రయాణికులకు అందుబాటులో ఉంచేందుకు బస్సు కం డక్టర్ వద్ద కిట్ ఏర్పాటుచేశామని డిపో మేనేజర్ కేఎస్ఆర్కె ప్రసాద్ తెలిపారు. 130 మంది కండక్టర్లకు కిట్లు అందజేసిన గ్రేస్ హాస్పిటల్ యాజమాన్యానికి డిపో మేనేజర్ కతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ ఎండీ వేణు, డిపో అసిస్టెంట్ మేనేజర్ సత్యనారా యణ, వెంకటశివన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



జమీందారీ వ్యతిరేక పోరాట వీరుడు

నేడు చల్లపల్లి నారాయణరావు 73వ వర్ధంతి

కృష్ణాజిల్లా దివి తాలూకాలో చల్లపల్లి జమీందారుకు 77 గ్రామాల్లో 17,540 ఎకరాల భూమి ఉండేది. ఆయనను ఎదిరించి చల్లపల్లి జమీందారుని కూల్చడానికి, దున్నేవానికి భూమి కోసం సాగిన చారిత్రాత్మక పోరాటంలో ప్రాణ బలిదానం చేసిన 44 మందిలో చల్లపల్లి నారాయణరావు ఒకరు. చల్లపల్లి నారాయణరావును కాల్చేసి నేటికీ 73 సంవత్సరాలైంది. చల్లపల్లి నారాయణరావు సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ముగ్గురు సోదరుల్లో ద్వితీయుడు. 1928లో ఇంటర్ చదవడానికి గుంటూరు ఏసీ కాలేజీలో చేరారు. 1930-32 మధ్య చదువుకునే రోజుల్లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనేందుకు చదువుకు స్వస్తి చెప్పారు. ఈ సత్యాగ్రహ ఉద్యమం నారాయణరావుకి దేశభక్తిని, జాతీయ అభిమానాన్ని తీసుకొచ్చింది. తన అన్న వెంకట రామదాసును స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనాలని కోరి ఉత్సాహ పర్చారు. వెంకట రామదాసు కరణానికి స్వస్తి చెప్పి గుంటూరు వెళ్లి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయ్యారు. చల్లపల్లి నారాయణరావు వాళ్ళ అన్న నరసరావుపేటలో అరెస్ట్ కాబడ్డారు. అనంతరం వారిద్దరికీ రెండేళ్లపాటు కఠిన కారాగార శిక్ష విధించి తిరుచునాపల్లి జైలుకు తరలించారు. తరువాత బళ్లారి జైల్లో కూడా శిక్ష అనుభవించారు. 'గాంధీ- ఇర్విన్ ఒప్పంద' కారణంగా ఇద్దరూ విడుదల కాబడ్డారు. జైల్లో ఉండగా పుచ్చలపల్లి సుందరయ్య, పోలిపెద్ది నరసింహమూర్తితో పరిచయం ఏర్పడి కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షించబడ్డారు. నారాయణరావు మొదట కాంగ్రెస్ లోనూ, కాంగ్రెస్ సోషల్ పార్టీలోనూ సభ్యుడిగా చేరి 1939లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొందారు. 1937లో జమీందారు వ్యతిరేక పోరాటాలు ఉవ్వెత్తున లేచాయి. దివి తాలూకాలో జమీందారు వ్యతిరేక పోరాటంలోకి రైతాంగాన్ని సమీకరించారు. చలసాని వాసుదేవరావు, కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి నాయకత్వంలో జరిగిన 136 రోజుల రైతు రక్షణ యాత్రలో పాల్గొన్నారు. దివి తాలూకాలో కామినేని వెంకటప్పయ్య, గొర్రెపాటి వెంకటప్పయ్య, చల్లసాని వాసుదేవరావు, వల్లభనేని కాశీ విశ్వనాథం, చంద్ర రాజేశ్వరరావు, గుంటూరు బాపనయ్య, జగన్నాథరావుతో కలిసి నారాయణరావు జమీందారుకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించడంలో ముందున్నారు. రైతు సంఘం కార్యాలయం పెట్టుకునేందుకు జమీందారుకు భయపడి ఎవ్వరూ స్థలం ఇవ్వలేదు. నారాయణరావు అన్న వెంకట రామదాసు తమ ఇంటిలో రైతు సంఘం కార్యాలయం నెలకొల్పారు. అన్న వెంకట రామదాసు జైలు నుండి వచ్చి మళ్లీ కరణీకంలో పనిచేస్తున్నప్పటికీ, తన ఉద్యోగానికి ముప్పు వచ్చే పరిస్థితి ఏర్పడినప్పుడు వెను తిరగలేదు. చల్లపల్లి జమీందారు హైస్కూలులో నారాయణరావు విద్యార్థి సంఘాన్ని నెలకొల్పారు. పూర్వ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి ఏటా పెద్ద ఎత్తున ఆటల పోటీలు, వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో రాజకీయ చైతన్యాన్ని కల్పించారు. 1942లో జమీందారు మంగళాపురంలో ముదిరాజుల (పేద రైతుల) భూముల నుండి బయటకు వెళ్ళగొట్టి భూములు అమ్ముకునే ప్రయత్నం చేశారు. చల్లపల్లి నారాయణరావు, చంద్ర రాజేశ్వరరావు గుంటూరు బాపనయ్యలు పేద రైతాంగానికి అండగా నిలిచి తీవ్ర పోరాటం చేశారు. ఆ పోరాటంలో పై ముగ్గురు నాయకులను జమీందారు గుర్రాలతో తొక్కించి రెండు కిలోమీటర్ల మేర స్వారీ చేయించాడు. జమీందారు స్వారీలో చేతి వేళ్ళు విరగగా మోకాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ పోరాటంలో 300 మంది పాల్గొన్నారు. పేదలకు భూములు దక్కాయి. ఉద్యమంలో పాల్గొన్న 300 మందిని అరెస్టు చేసి ఆరు నెలలు జైలు శిక్ష విధించి రాజమండ్రి జైలుకు పంపారు. దివి తాలూకాలో కూలి సంఘాన్ని స్థాపించి కూలి, సామాజిక న్యాయం, భూముల రక్షణ తదితర సమస్యలపై అనేక పోరాటాల్లో చల్లపల్లి నారాయణరావు ఇతర కామ్రేడ్లతో పాటు నాయకత్వం వహించారు. 1944లో అఖిల భారత రైతు మహాసభ పిలుపులో భాగంగా సుందరయ్య నాయకత్వంలో బందరు కాలువ తవ్వకానికి వందలాది మంది రైతులను నారాయణరావు సమీకరించారు. ఆహార ధాన్యాలను చౌకగా ఇవ్వాలని దివి తాలూకాలో జరిగిన ఆకలి యాత్రకు నాయకత్వం వహించారు. 1937లో గుడివాడ తాలూకా వెంట్రప్రగడలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షునిగా చల్లపల్లి నారాయణరావు, కార్యదర్శిగా గుంటూరు బాపనయ్య ఎన్నుకోబడ్డారు. 1947లో ఏప్రిల్ 10, 11 తేదీల్లో గాజులలంకలో జరిగిన ఉద్యమంలో చల్లపల్లి నారాయణరావు పాల్గొన్నారు. పోలీస్ కాల్పుల్లో వీరనారి బావిరెడ్డి వియ్యమ్మతో సహా నలుగురు కామ్రేడ్లు నేలకు ఒరిగారు.



చల్లపల్లి నారాయణరావుతోపాటు మరికొందరు నాయకులను పోలీసులు తీవ్రంగా నిర్బంధించారు. నిర్బంధాలు ఎక్కువ కావడంతో చల్లపల్లి నారాయణరావు, పలువురు నాయకులు అజ్ఞాతంలోకి వెళ్లి ఉద్యమాలను కొనసాగించారు. జమీందారు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ మారువేషాలతో తిరుగుతూ, ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు ధైర్య సాహసాలు చెబుతూ, దీక్ష దక్షతలు ప్రదర్శించి, ప్రజలకు విశ్వాసాన్ని కల్పించారు. ఫలితంగా 6000 ఎకరాలు రైతుల పరమయ్యాయి 1947లో ముఖ్యమంత్రి ప్రకాశం జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రకారం కమ్యూనిస్టు నాయకులను రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులను పెద్ద ఎత్తున అరెస్టు చేయటం ప్రారంభించారు. నారాయణరావు రహస్య జీవితం గడిపారు. భార్య సత్యవతిని అనేక నిర్బంధాలకు, అవమానాలకు గురి చేశారు. అయినా ఆవిడ ధైర్యంతో నిలబడ్డారు. నారాయణరావుకి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దివి తాలూకాలో నాగాయలంక మండలం తలగడదీవి - కొత్తపాలెంలో రహస్యంగా ఉంటూ జ్వరంతో బాధపడుతున్న చల్లపల్లి నారాయణరావును, గోగినేని తాతయ్యను ఎట్టకేలకు పోలీసులు పసిగట్టి నిర్బంధించారు . 1950 మే 12వ తేదీన తెల్లవారుజాము వరకు రోజంతా చిత్రహింసలకు గురిచేశారు. అయినా సరే ఆయనతో ఒక్క రహస్యం కూడా చెప్పించలేకపోయారు. అదేరోజు అర్ధరాత్రి సమయాన ఇద్దరినీ పొలాల్లోకి తీసుకెవెళ్లారు. రెక్కలు విరిచి చెట్లకు కట్టివేశారు. ఈ పోలీసు క్యాంపుకు నాయకుడు దుర్మార్గుడు డిఎస్పి పలనీయప్పన్ మద్రాసు.

నారాయణ రావు చివరి కోరిక

ఈ సందర్భంగా నారాయణరావు డిఎస్పి పలనియప్పన్ తో నా కోరికను నెరవేర్చమని కోరారు. ఆ కోరిక ఏమిటంటే "తనని వదిలివేయమని కాదు తనతో పాటు రెక్కలు విరిచి కట్టేసిన గోగినేని తాతయ్య (మొవ్వ) కు పెళ్లి అయ్యి పది రోజులు మాత్రమే అయింది నన్ను కాల్చుకోండి కానీ తాతయ్యని వదిలి వేయమని" ప్రాథేయపడ్డాడు. తాతయ్యని వదిలివేయగా పారిపోతున్న తాతయ్యను సాయుధ పోలీసులు కాల్చివేశారు. ఆ సందర్భంలో నారాయణరావుకి పట్టలేని కోపం వచ్చింది. తదుపరి నారాయణరావుని తొడలో కాల్చారు. ఉగ్రుడైన నారాయణరావు "ఓరి పిరికిపందల్లారా మనిషి ప్రాణం ఉండేది తొడలో కాదురా గుండెల్లో దమ్ముంటే కాల్చుకోరా" అని సవాలు విసిరాడు. నారాయణరావుని కూడా కాల్చివేశారు. ఆ ఇద్దరి మృతదేహాలను ఇవ్వమని కోరినా ఇవ్వకుండా దహనం చేశారు. పోలీసులు రక్తం చిందించిన ఆ దళిత వాడలో నారాయణరావు, తాతయ్య పేరున స్తూపం నిర్మించారు. ఆరోజు దివిసీమ ఒక పోరాట యోధుడిని, కుటుంబ సభ్యుడిని కోల్పోయామని ప్రజలు భావించారు. దివిసీమ ఇద్దరిని కాల్చివేయడంతో నిర్ఘాంత పోయింది. దివిసీమ ప్రజలు తమ పిల్లలకు ప్రతి పదిమందిలో ఏడుగురికి కుమారుడైతే నారాయణరావు అని కుమార్తె అయితే నారాయణమ్మ అని నామకరణం చేసుకున్నారు. సిపిఎం పోరాటంతో 227 ఎకరాలలో 2500 కుటుంబాలతో నిర్మించిన పురానికి చల్లపల్లి నారాయణరావునగర్ గా నామకరణం జరిగింది. నారాయణరావు మాకు తాత అవటం, బాపనయ్యతో సన్నిహిత సంబంధం కలిగి ఉండటంతో నేను కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడిని అయ్యాను.

-యద్ధనపూడి మధు,
సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి,
సెల్ : 9490098434.

నందిగామ రైతు బజార్‌లో దోపిడీ

ప్రజాశక్తి-నందిగామ

ప్రస్తుతం టమోటా పండించే యన్టీఆర్ జిల్లాలో రైతుల వద్ద పంటలు పూర్తిగా అయిపోయాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయా రైతు బజార్ అధికారులు నేరుగా టమోటా ఉండే ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుని వినియోగదారులకు అందించాలి. ఈ పని దాదాపుగా యన్టీఆర్ జిల్లా లోని ఏ ఒక రైతు బజార్ అధికారులు పట్టించుకోరు. రైతుల వద్ద టమోటా పంటలు పూర్తి కాగానే రైతు బజార్ అధికారులు నేరుగా దళారులను రంగంలోకి దించి కమీషన్ల రూపేణా లక్షలు దండుకుంటున్నారనే ఆరోపణలు గత కొన్ని సంవత్సరాలుగా వినిపిస్తోంది. దీనిపై ఆయా శాఖల అధికారులు ఇంత వరకు చర్యలు తీసుకున్నా దాఖలాలు కనిపించవు. ఇది ఉండగా రైతు పండించిన కూరగాయలకు ప్రతి రోజు ధరలు నిర్ణయించి అధికారం జిల్లా రైతు బజార్ అధికారులకు ఉంటుంది. అయితే వీరు ఈ రంగంలో నిష్ణాతులు కాక పోవడంతో దళారులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. ఈ దళారులు తమకు అనుకూలంగా ధరలు నిర్ణయించి వాటినే అమలు చేసే విధంగా జిల్లా అధికారులతో లాలూచీ పెట్టుకుని పెద్ద ఎత్తున పైరవీలు చేస్తు లక్షలాది రూపాయలు వెనకేసుకున్నట్లు తెలుస్తోంది. నాలుగు నెలల్లో పాటు రైతుల వద్ద ఉండే టమోటా పంటకు ఎక్కడా గిట్టుబాటు రాదు. జిల్లా వ్యాప్తంగా రైతు బజార్ లలో ఒకే ధర ఉంటుంది. రైతుల వద్ద పంటలు పూర్తిగా



అయిపోయాయా రైతు బజార్ లలో రోజు రోజుకు టమోటా ధరల మోత ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది మార్చి నెలలో యన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా రైతు బజార్ లలో రైతుల టమోటకు విజయవాడలో, నందిగామలో ఒకే ధర ఉంది. కాని గత రెండు రోజులుగా విజయవాడ రైతు బజార్ లలో రేటు కన్న నందిగామ రైతు బజార్ లో రెండు రూపాయలు రేటు ఎక్కువగా ఉంది. అంటే సుమారు 25 కేజీల బరువు ఉండే ట్రై టమోటలకు రూ.50 విజయవాడ రైతు బజార్ కన్న అధికంగా ఉంటుంది. మరి ఇక్కడ బోర్డు మీదా రైతు బజార్ లలో టమోటా అమ్మేవారికి మినిమం రెండు రూపాయల కమీషన్ ఇవ్వాలి. అలాగే విజయవాడ నుంచి దళారులు టమోటా బాక్సులను కిరాయి చెల్లించాల్సి ఉంది. ఇవ్వని కలుపుకుంటే అసలు దళారులకు టమోటా ఎంత రేటు పడుతుంది అనేదే ఇక్కడ ప్రశ్న. అంటే చాలా తక్కువ రేటుకు విజయవాడ టమోటా వస్తుంటే ఇక్కడ వినియోగదారులకు రెట్టింపు ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజయవాడ రైతు బజార్ బోర్డుకు, నందిగామ రైతు బజార్ బోర్డుకు ఒక్కొక్క ట్రై కు దళారులు రూ. 50/- వరకు గిట్టుబాటు అవుతుందని, ఈ లెక్కన నందిగామ కేంద్రంగా రోజుకు పాత మార్కెట్, రైతు బజార్, వివిధ కరీస్ పాయింట్లు, చిల్లర అమ్మకం ద్వారా 300 ట్రైలు అమ్మకం జరుగుతుందని అంచనా. ఫంక్షన్ లు సమయంలో మరో 50- 100 వరకు టమాటా ట్రేలు అదనంగా అమ్ముడు పోతాయి. ఈ లెక్కన ఒక నందిగామ రైతు బజార్ లో 300 ట్రైలకు గాను 50 రూపాయల చొప్పున రోజుకు రూ.15 వేలు దళారులు దక్కించుకుంటున్నారు. ఈ లెక్కన అంటే నెల రోజుల్లో సుమారు రూ. 4.5 లక్షలు వినియోగదారుల నుంచి దళారులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా రైతుల వద్ద నాలుగు నెలల టమోటా పంట పోను మిగతా ఎనిమిది నెలల నందిగామ రైతు బజార్ లో ఒక టమోట్ల విషయంలో దళారులదే హవా నడుస్తోంది. అంటే 8 నెలల సరాసరి దాదాపు రూ. 30 లక్షల వరకు దళారులు అదనపు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సొమ్ములో ఎవరెవరికి వాటాలు పోతున్నాయో అంత చిక్కని ప్రశ్న . అంతే కాకుండా ఇక్కడ దళారులకే టమోట అమ్మకాలు సాగించు కొనేందుకు అవసరం అయితే ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం విశేషం.

మొదటిపేజీ తరువాయి

టిడ్కో గృహ ప్రవేశాలు ఎప్పుడో?

ఆధ్వర్యంలో 2017లో మొదలైన నిర్మాణాలు వైకాపా అధికారంలోకి వచ్చిన అనంతరం సుదీర్ఘకాలం నిలిపివేసింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో జిల్లా పెడన పురపాలక సంఘంలో మినహా మచిలీపట్నం నగరపాలక సంస్థతో పాటు అన్ని పురపాలక సంఘాల్లో నిర్మానాలు జరిగాయి. ఏ కేటగిరీ (300 చదరపు అడుగులు), బీ కేటగిరీ (364 చదరపు అడుగులు), సీ కేటగిరీ (430 చదరపు అడుగులు గృహాలు నిర్మిస్తున్నారు. ఏ కేటగిరీలో ఇళ్లకు బ్యాంకు రుణం అవసరం లేదు. బీ, సీ కేటగిరీల ఇళ్ల పూర్తవ్వాలంటే బ్యాంకు రుణం తప్పనిసరి. విజయవాడ, జగ్గయ్యపేట, నందిగామ, నూజివీడు, ఉయ్యూరు, గుడివాడ, మచిలీపట్నం, తిరువూరులో 96,138 టిడ్కోఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. 42,962 ఇళ్ల నిర్మాణ పనులకు టెండర్లు పిలిచారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఉమ్మడి జిల్లాలో 64,714 టిడ్కో ఇళ్లను రద్దు చేసింది. అంతిమంగా 31,424 ఇళ్ల నిర్మాణాలనే కొనసాగించింది. విజయవాడలో 5,424, గుడివాడలో 8,912, మచిలీపట్నంలో 960, ఉయ్యూరులో 1,776, నందిగామలో 96, తిరువూరులో 384 , జగ్గయ్యపేటలో 1,632 గహాలు లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్టు అధికారులు చెపుతున్నారు.

'జగనన్నకు చెబుదాం' అంతా బూటకం

ఇచ్చిన హామీ ప్రకారం టన్నుకు రూ.5 వేలు గిట్టుబాటు ధర ప్రకారం కొనుగోలు చేయాలని, నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం తడిసిన మొక్కజొన్న పంటను మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నందిగామ పట్టణంలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. జగనన్న కాలనీలు మొండిగోడలతో వెక్కిరిస్తున్నాయని పేర్కొన్నారు. కాలనీల్లో మౌలిక వసతులు లేకపోవడం వల్ల ప్రజలు ఇళ్ల నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. జగనన్న ఇంటికి కనీసం రూ.6 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కట్టారపు గోపాల్, నాయకులు సయ్యద్ ఖాసిం, వి.రవిశేఖర్, గోపి నాయక్, కర్రి వెంకటేశ్వరరావు, హుస్సేను, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

సిబ్బంది జీతభత్యాల కోసం ప్రభుత్వం ప్రతి నెలా దాదాపు రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తోందని, అందుకు తగినట్లుగా పనిచేస్తే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. ప్రస్తుతానికి చాలా ప్రభుత్వాస్పత్రుల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ రాస్తున్నారని, దానిని మధ్యాహ్నం 2 గంటల వరకు పొడిగించాలని, వైద్యులు కూడా సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా త్వరితగతిన ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను క్లియర్ చేస్తున్నామన్నారు. అత్యవసర పనుల విషయంలో ప్రతిపాదనల మేరకు పెద్ద ఇనిస్టిట్యూషన్లకు రూ.3 కోట్లు, చిన్న ఇనిస్టిట్యూషన్లకు రూ.2 కోట్లు తక్షణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నారని వీటిలో 5 మెడికల్ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు కూడా ప్రారంభం కాబోతున్నాయన్నారు.

కృష్ణ సుందరరావుకు కన్నీటి వీడ్కోలు

కోల్పోవడం బాధాకరమన్నారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని స్వగ్రామమైన జి.కొండూరు మండలం కవులూరుకు ఉద్యమ నిరాజనాలతో ర్యాలీగా తీసుకువచ్చారు. గ్రామంలో పెద్దఎత్తున అంతిమయాత్ర సాగింది. కవులూరులో వారి కుటుంబ సభ్యులు నివాళి అర్పించిన అనంతరం అంతిమయాత్రలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి.బాబురెడ్డి, యస్.పి. మనోహర్ కుమార్, ఉమామహేశ్వరరావు. సుందరయ్య, కె. శ్రీనివాసరావు, జె.లెనిన్‌బాబు, తదితర నాయకులు యుటిఎఫ్‌జెండాలు చేతబూనికన్నీటి వీడ్కోలు పలికారు.

ఉపాధి కూలీల సమస్యలపై 17న ధర్నా

తిరువూరు: తిరువూరు, మునుకుళ్ల, వావిలాల, రాజుగూడెం, అక్కపాలెం గ్రామాల్లో ఉపాధి కూలీల పని ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు గురువారం పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎక్కువ రోజులు పని చూపించటం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల డబ్బులు రావడం లేదన్నారు. గత సంవత్సరాల్లో పనిచేసిన బకాయిలు ఉన్నాయని కూలీలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు కూలీలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనికి బడ్జెట్ తగ్గించడమే కాకుండా రెండు పూటలా పని తీసుకురావడం వల్ల గందరగోళం నెలకొందన్నారు. ఎండ తీవ్రత ఉండటం వల్ల దుర



ప్రాంతాలకు వెళ్లి పని చేసే కూలీలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై ఈనెల 17న పీడీ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆలీబాబా, ఉద్దండు పాల్గొన్నారు.

బాలిక మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-భవానీపురం: ఆడుకుని వస్తామని చెప్పి వెళ్లిన అన్నా చెల్లెలు ఇద్దరూ గొల్లపూడిలోని విటిపిఎస్ కాలువలో పడి మృతిచెందినట్లు భవానీపురం పోలీస్‌స్టేషన్ సిఐ సలాం గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో నివాసం ఉంటున్న పొనుగుపాటి శ్రీనివాసరావు కుమారుడు, కుమార్తె ఈనెల 9వ తేదీన సాయంత్రం 6 గంటలకు ఆడుకోవటానికి వెళ్తామని తల్లికి చెప్పి వెళ్ళారు. అలా బయటకు వెళ్ళి కుమారుడు కార్తికేయ (11) 10వ తేదీ బుధవారం గొల్లపూడి విటిపిఎస్ కాలువలో శవమై కనిపించాడు. కుమార్తె సహస్ర (5) కోసం పోలీసులు గాలించగా గురువారం సాయంత్రం బాలిక మృతదేహం కూడా ఇబ్రహీపట్నం ఎన్టీపీఎస్ కెనాల్‌లో లభ్యమైంది. ఇద్దరు పిల్లలు కెనాల్‌లో పడి మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. పోస్ట్‌మార్టం అనంతరం చిన్నారుల మృతదేహాలను తల్లిదండ్రులకు అప్పగించారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నాల్గో రోజు గురువారం విద్యార్థులు చదవడం, కథలు చెప్పడం, పొడుపు కథలు, పాటలు, డాన్స్ చేశారు. యోగా మాస్టర్ నారాయణ యోగా నేర్పారు. కవి, డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వరరావు విద్యార్థులకు డ్రాయింగ్‌లో మెళకువలు నేర్పించారు. తెలుగు మాస్టర్ యెస్.కె.ఇస్మాయిల్ విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి కథలు చెప్పారు. అనంతరం విద్యార్థులు బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, చదరంగం, క్యారమ్ బోర్డు ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎ.రామచంద్రుడు, మంగలపూడి వివేక్ పాల్గొన్నారు.



'పారిశుధ్య కార్మికులకు రూ.15 వేలు ఇవ్వాలి'

విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు 15 వేల రూపాయలు వేతనం అమలు చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు గురువారం కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థ హెల్త్ విభాగం ఆప్కాస్‌లో పనిచేయుచున్న శానిటేషన్ వర్కర్స్‌కు వేతనం మొత్తము రూ.21 వేలు చెల్లించడం జరుగుతుందని, కానీ జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో శానిటేషన్ పని చేయుచున్న కార్మికులకు కేవలం 12 వేల రూపాయలు మాత్రమే చెల్లించటం అన్యాయమని, ఒకే పని విధానానికి ఈ విధంగా వ్యత్యాసంతో కూడిన వేతనాలు చెల్లించడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. శానిటేషన్ కార్మికులు సుదూర ప్రాంతాల నుంచి రవాణా చార్జీలు భరించి విధులకు హాజరై శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నారని వారికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.

సామాజిక భవనం పూర్తయ్యేదెప్పుడో?

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: అభివృద్ధిపై అధికార - ప్రతిపక్షాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం, విమర్శలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అభివద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందనీ, అభివద్ధి ఆగిపోవడం జరిగిందనే విమర్శలు ఊపందుకున్నాయి. అదే క్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన కొన్ని భవన నిర్మాణాలకు కాంట్రాక్టర్లు టెండర్లు వేసే పరిస్థితి కూడా కనిపించడం లేదు. రెడ్డిగూడెం మండల కేంద్రం దళితవాడలో ఎస్సీ ల చిరకాల వాంఛ అయిన 'సామాజిక భవనం' నిర్మాణానికి రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, సర్పంచి మల్లాది రాణి, భరత్ కుమార్ రెడ్డి, పెద్దబాబు, ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, గుడిసె ప్రభాకర్ రెడ్డి, మరియు స్థానిక నాయకుల కషితో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాదు ప్రత్యేకంగా దష్టి సారించి 75 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ భవన నిర్మాణం కోసం రెండు సార్లు టెండర్లు పిలిచారు కానీ ఇప్పటి వరకు ఆ భవన నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు ధాఖలు చేసేందుకు ఏ కాంట్రాక్టరు టెండర్లు దాఖలు చేసేందుకు ముందుకు రాకపోవడం చూస్తే కాంట్రాక్టర్లు ఎంతగా భయాందోళనకు గురవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. పనులు పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసే విషయంలో కాంట్రాక్టర్లని ఎంతగా ఇబ్బంది పెడుతుందో ఈ ఉదంతాన్ని బట్టి తెలుస్తున్నది. ఇలా ప్రభుత్వం నిధుల మంజూరు చేసినప్పటికీ పనులు చేసేందుకు ఏ కాంట్రాక్టరు ముందుకు రాకపోతే నిధులు మంజూరు చేసినా పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోతే ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయోననే విమర్శలు వినిపిస్తున్నాయి. కనుక ప్రభుత్వం కాంట్రాక్టర్లకు భరోసా ఇచ్చేవిధంగా వ్యవహారించి ఈ భవన నిర్మాణానికి కృషి చేయాలని రెడ్డిగూడెం ఎస్సీ వాడకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

సర్వే రాళ్లు పాతటాన్ని పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూరక్ష సర్వే రాళ్లను పాతే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్


మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

(సీసీఎల్ఎ) జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ లతో కలసి పాల్గొన్నారు. రెండో దశ గ్రౌండ్ ట్రూతింగ్ ప్రగతి, భూరక్ష సర్వే రాళ్లు పాతడం, భూహక్కు పత్రాల పంపిణీ ప్రగతిలపై ఆయన సమీక్షించారు. జిల్లాలో రెండో దశ గ్రౌండ్ ట్రూతింగ్ వంద శాతం పూర్తి చేశామని తెలుపుతూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో కోర్టు వివాదాలు, అసైన్డ్ భూముల వారసత్వ సమస్యలు తలెత్తిన వాటికి భూరక్ష పత్రాలు పంపిణీ పెండింగ్ లో ఉన్నట్లు సీసీఎల్ఎస్ఐ కమిషనర్‌కు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వంద గ్రామాల్లో భూరక్ష సర్వే రాళ్లు పాతడం లక్ష్యం కాగా, 63 గ్రామాల్లో సర్వే రాళ్లను పాతడం పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన 36 గ్రామాలలో ఆ ప్రక్రియ కొనసాగుతూ ఉందని, ఒక గ్రామానికి సర్వే రాళ్లు రావలసి ఉందని అన్నారు. 33,835 భూహక్కు పత్రాలు ముద్రించి జిల్లాకు సరఫరా చేయగా, వాటిలో 31,345 ఇప్పటికే రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, సర్వే ఏడీ గోపాల్ రాజా, కలెక్టరేట్ తహశీల్దార్ ఎం.హరనాథ్ పాల్గొన్నారు.

1.20 లక్షల మంది వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆరు ప్రాధాన్యత సూచికల్లో నిర్దేశించిన ఎనిమిది లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్‌రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో 11 రకాలైన మౌలిక వసతుల కల్పన అభివృద్ధికి సంబంధించి 1344 పాఠశాలలకుగాను నూరుశాతం విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. ఐసిడిఎస్ శాఖలో 15-49 మధ్య వయస్సు గర్భవతులు 8196 నమోదు కాగా వీరిలో 1783 మందికి రక్తహీనత గుర్తించి, దాని నివారణ చర్యలు తీసుకున్నామన్నారు. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద జిల్లాలో 60 ఏళ్లుదాటిన అవ్వా తాతాలకు కంటి పరీక్షలకు సంబంధించి 2,12,697 మందికి కంటి పరీక్షలు చేయాలనే లక్ష్యంతో ఇప్పటిదాకా 1,19,177 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 44 వేల మందికి కంటి అద్దాలు అందజేశామన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో నాడు-నేడు క్రింద 166 అదనపు తరగతి గదులు నిర్మాణలక్ష్యానికిగాను 108 బిఎల్ స్థాయిలో 23 రూఫ్ లెవెల్ 32 శ్లాబ్స్ వేయిగా, 6 పూర్తయ్యాయని తెలిపారన్నారు. 154 పాఠశాలకు ప్రహరీ గోడలు నిర్మిస్తున్నట్లు ఇది వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎస్. పిడి ఎస్. సువర్ణ, డిఎం అండ్ హెచ్ డాక్టర్ గీతాబాయి, సిపిఒ వై.శ్రీలత, కెఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణరెడ్డి, డిఇఒ తాహెరా సుల్తానా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరిజ్ఞానం పెంచుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

మెదడుకు మేదస్సును పెంచే పరిజ్ఞానం గ్రంథాలయాల్లో మాత్రమే దొరుకుతుందని అభివద్ధి కమిటీ సభ్యుడు చిమట రామారావు అన్నారు. స్థానిక గ్రేడ్ వన్ గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ధనం ఎంత సంపాదించినా ఎటువైపు గాను పోతుందని చదువు మాత్రం ఎటు పోదని చెప్పారు. ప్రతి ఒక్కరు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరత ఎంతైనా ఉందన్నారు. అభివద్ధి కమిటీ సభ్యులు ఆవుటపల్లి పార్థసారథి, గ్రంధాలయ ఇంచార్జ్ దొండపాటి బాబురావు, రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ డైలీ పాఠకులు కంభంపాటి ధర్మారావు, గోగం రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బుద్ధ ప్రసాద్ డిమాండ్ చేశారు మొవ్వ : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8వ తారీఖున ప్రారంభమైన వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులకు వరంగా మారింది. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ తరగతులు జూన్ 11 వ తారీకు దాకా నిర్వహిస్తామని ఆ గ్రంథాలయ అధికారిణి తూములూరి కృష్ణకుమారి గురువారం విలేకరులకు తెలిపారు. కాగా ఎండలు విపరీతంగా వేస్తున్న ఈ తరుణంలో 35 నుంచి 40 మంది వరకు విద్యార్థులు ఈ తరగతిలో పాల్గొంటున్నారు. పరవస్తు చిన్నయ్య సూరి రచించిన పంచతంత్రం కథలు చదివటం, రాయడం లతోపాటు క్విజ్లో పాల్గొనడం, క్రీడలు నిర్వహించడం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండలంలోని కోసూరు, కాజ, పెదముత్తేవి, పెడసనగల్లు తతీయ శ్రేణి గ్రంధాలయాల్లో కూడా కొనసాగుతున్నట్లు సమాచారం, **అవనిగడ్డ :** అవనిగడ్డ లోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు చిత్రలేఖనం లో శిక్షణతో పాటు భవద్గీత శ్లోకాలను నేర్పించారు. కథలు చెప్పడం, కథలు చదవడం, పుస్తక పఠనం, డాన్స్ తెలుగు పద్యాలు మొదలగు వాటిలో విద్యార్థుల చేత పఠనం చేయించారు. ఈ కార్యక్రమంలో చిత్రలేఖనం ఉపాధ్యాయులు సిహెచ్ వినుకొండయ, ఉపాధ్యాయులు బాలు, కె.నాగరాజు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఉపకార వేతనాలు పంపిణీ

మచిలీపట్నం అర్బన్ : స్థానిక బలరామునిపేట ఆదివెలమ శ్రేయోభివర్ధిని సంఘం కార్యాలయంలో గురువారం విద్యార్థులు, దివ్యాంగులు, వితంతువులు, వద్ధులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. హైదరాబాదులోని సంఘం ప్రధాన కార్యాలయం నుండి పంపిన రూ 87,500 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లారిశెట్టి శ్రీనివాసరావు, పిల్లారిశెట్టి సత్యనారాయణ, అంకాల వెంకట సుబ్బారావు, పరిమి పాండురంగ అప్పలస్వామి, మాదిరెడ్డి ఈశ్వర్ కుమార్, కోకా మహేష్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలనుద్దేశించి సిఐటియు మచిలీపట్నం అధ్యక్షులు బురా సుబ్రహ్మణ్యం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు సీ హెచ్ రాజేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీని రూ.600 రూపాయలకు పెంచాలని, ఉపాధి పనులు 200 రోజులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఉపాధి చట్టాన్ని దెబ్బతీసే విధంగా బడ్జెట్లో కోతలు విధిస్తుందని అన్నారు .2020 21 సంవత్సరంలో ఏడు కోట్ల 55 లక్షల కుటుంబాలు ఉపాధి పనులు చేయగా 2022 23 సంవత్సరాలకి ఒక కోటి 36 లక్షల కుటుంబాలకు తగ్గిపోవటం జరిగిందని కేంద్ర ప్రభుత్వం భూస్వాములకు పెట్టుబడిదారులకు దోసిపెట్టడానికి ఒక పథకం ప్రకారం చేస్తున్న దుర్మార్గపు చర్య అని విమర్శించారు .కాబట్టి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధి పనులకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని రెండు వందల రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు ఎం పోలినాయుడు కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.వి గోపాలరావు సిఐటియు కార్యదర్శి సిహెచ్ జయ రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : కైతేపల్లి

ప్రజాశక్తి ఘంటసాల

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, కొడాలి పాఠశాల్లుఎ బాల బాలికలను చేర్పించాలని కొడాలి ఎంపీపీ స్కూల్ హెచ్.ఎం కైతేపల్లి దాస్ గురువారం ఎస్టి కాలనీలోని ఇంటింటికీ తిరిగి వచ్చే విద్యాసంవత్సరంలో 5 సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలు సేకరించారు. ప్రతి బిడ్డను బడిలో చేర్పించి విద్యాపరంగా విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, జగనన్న విద్య కానుకలో యూనిఫారం, బూట్లు, బెల్ట్‌లు, టైలు, సాక్సులు, జగనన్న గోరుముద్ద పథకంలో రోజుకొక రకమైన ఆహారం (భోజనం) రుచికరంగా అందిస్తున్నారు. వారానికి 5 రోజులు కోడి గుడ్లు, 3రోజులు చిక్కీలు, రాగి జావ, శుభ్రమైన మరుగు దొడ్లు, ప్రతి రూంలో ఫ్యాన్, విశాలమైన తరగతి గదులు, ప్రతి విద్యార్థికి వర్క్ బుక్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తల్లులకు బహుమతిగా అమ్మ ఒడి అనే పథకం ద్వారా తల్లుల అకౌంట్‌లో రూ.15వేలు వేస్తున్నారని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో లోనే చేర్పించాలని తెలియ చేసారు. ఈ కార్య క్రమంలో ఎస్టి కాలనీ అంగన్వాడీ కార్యకర్త లంక భవాని పాల్గొన్నారు.

లింగవరంలో పౌరసేవల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామ పంచాయతీ పరిధిలో మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) ఆదేశాలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎంపిడిఒ వెంకటరమణ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్లు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి పనులను తనిఖీచేశారు. గ్రామంలో ప్రభుత్వం తరుపున ప్రజలకు అందుతున్న వివిధ పౌర సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.అనులా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి.జయశంకర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

ప్రజాశక్తి-గుడివాడ

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు పేరుతో రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేసిందని, రాష్ట్రం విడిపోయి 10 ఏళ్ళు అయినా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోక దేశంలో అన్ని రాష్ట్రాల కంటే వెనుకబడిపోయిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ విమర్శించారు. గురువారం స్థానిక స్థానిక నెహ్రూచౌక్ సమీపంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు యర్రబోతు అర్జున్ ఆధర్యంలో ప్రజా చార్జిషీట్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజులు ఇచ్చిన 24 సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సూరే గాంధీ, నాయకులు మేకా శ్రీనివాసరావు, చందు ఆంజనేయులు, కొత్త కిరణ్, రవికుమార్, వేణు, గణపతి, తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా వైఫల్యం చెందిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీవి చిన్మయ, పెనమలూరు నియోజకవర్గ కన్వీనర్ వల్లూరుపల్లి మురళీకృష్ణ ఆరోపించారు. నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వ అసమర్థ పాలన, వైఫల్యాల పై ఉయ్యూరు సెంటర్లో గురువారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. చక్రవర్తి, ప్రసాద్, ఫణికుమార్, వి. శివనాగేంద్రబాబు, కృష్ణమోహన్ పాల్గొ న్నారు.

సిపిఐ నియోజవర్గ కార్యదర్శిగా ప్రకాష్‌బాబు

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ నియోజవర్గ నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య, సహాయకార్యదర్శి ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు ప్రకటించారు. కార్యదర్శిగా గూడపాటి ప్రకాష్‌బాబు, సహయ కార్యదర్శులుగా చింతలూరి సత్యనారాయణ, దుంపల వెంటకనరసింహరావు, కార్యవర్గ సభ్యులుగా కొఠారి రమణ, గుడిపూడి బాబురావు, పలగాని రంగారావు, వి.నాగరాజు, మేడేపల్లి పద్మారావు, మేకాల గణపతి, మళ్ళీబోయిన సత్యనారాయణ, పాలకొండ బాపనయ్య నియమితులయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కువైట్‌లో మినీ మహానాడుకు హాజరైన రావి

ప్రజాశక్తి-గుడివాడ

కువైట్‌లో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినీ మహానాడుకు ముఖ్యఅతిథిగా గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఈ నెల 12న ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలల్లో పాల్గొనేందుకు వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు గురువారం కువైట్‌కు చేరుకున్నారు. కువైట్‌లో ఉన్న తెలుగు ప్రజలు రావికి ఘన స్వాగతం పలికారు.

మద్దతు ధర రైతులకు అందేలా చూడాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మిల్లర్ల ద్వారా రైతులకు ఇప్పించే శక్తి ప్రభుత్వానికి ఉందా అని మాజీ ఉపసభాపతి మండలి పెద్ద ప్రసాద్ ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిల్లర్లు దళారుల ప్రమేయం లేకుండా ఆఫ్లైన్లో నమోదు చేసుకుంటే రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆఫ్లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేయకుండా మిల్లర్ల ద్వారా చెల్లింపులు చేయాలని ప్రయత్నించడం మాట తప్పడం మనం తిప్పడం కాదని నిలదీశారు. నిన్నటి వరకు మిల్లర్లకు వ్యతిరేకంగా మాట్లాడి ఇప్పుడు ప్రభుత్వం దళారి పాత్ర వహించి మిల్లర్ల చుట్టూ తిరగడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.



కొలనుకొండలో విగ్రహాల ప్రతిష్ట

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడికి దత్తత దేవాలయమైన కొలనుకొండలోని శ్రీ పట్టాభిరామ స్వామి వారి దేవస్థానం శిధిలావస్థకు చేరుకున్న నేపధ్యంలో ఆలయమును పునర్నిర్మించడం జరిగింది. గురువారం ఉదయం 6.55 గంటలకు నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయస్వాముల వారి విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శాంతి కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, కార్యనిర్వాహణాధికారి దర్బముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసులు, కార్యనిర్వాహక ఇంజినీరు లింగం రమాదేవి పాల్గొన్నారు.

మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-భవానీపురం: అన్ని దానాల్లో అన్నదానం మహాదానమని తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా తెలిపారు. తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో



గురువారం సితార సెంటర్‌లో అన్నదానం జరిగింది. టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, టిడిపి నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్‌మీరాల ఆధ్వర్యంలో నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ 137 వ రోజు 45వ డివిజన్ సితార సెంటర్ వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుపాకుల రమణమ్మ, టిడిపి నాయకులు పేరం సత్యనారాయణ, ఎస్‌కె.రఫీ, మూర్తి, శీను, సోమి వెంకటేశ్వర్లు, ఈగల సాంబ, డొంగేటి శివరాం ప్రసాద్, పట్నాల రమణ, బొక్కం సత్తిబాబు, తిరువీధుల జగదీష్, మాచర్ల నరసింహారావు, సురకత్తుల రమేష్, దుంపల రాంబాబు, రాజగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు తమతమ రంగాల్లో వస్తున్న సాంకేతిక ప్రగతిపై పట్టు సాధించాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఓటీ విభాగం ఆధ్వర్యంలో సైన్స్‌ఫెస్ట్‌ను ఆ కళాశాల ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 1998 మే 11వ తేదీన షోఖ్రాన్‌లో జరిగిన అణుపరీక్షల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఆ రోజు జాతీయ సాంకేతిక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ వ్యాపితంగా నూతన సాంకేతిక రంగాల్లో అనేక విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. దానిని సద్వినియోగం చేసుకొని సమాజానికి అవసరమైన నూతన ఆవిష్కరణలను తీసుకొచ్చేందుకు విద్యార్థులు కషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో సాంకేతిక ప్రగతిపై పలు పోటీలను నిర్వహించారు. టెక్నికల్ క్విజ్, లోగో డిజైనింగ్, ప్రొగ్రామింగ్ టెస్ట్ వంటి వివిధ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఐఓటీ విభాగాధిపతి డాక్టర్ శిల్ప, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ హైస్కూల్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

చిట్టినగర్‌లోని రాజేష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు 38వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుతగా ప్రముఖ పురోహితులు సుబ్రహ్మణ్యంచే సరస్వతి పూజ, లక్ష్మి గణపతి పూజ నిర్వహించటం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు మాట్లాడుతూ 1985 మే 11న ప్రారంభించబడిన రాజేష్ పబ్లిక్ స్కూల్ అంతరిక్ష మొదటి భారతీయ వ్యోమగామి రాజేష్ శర్మ పేరుతో స్థాపించటం జరిగిందని తెలిపారు.



వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పాఠశాల డైరెక్టర్ ఎన్.వి.రావు

అదే స్ఫూర్తితో నేటికి పేద, మధ్య తరగతి. వర్గాలకు నామమాత్రపు ఫీజులతో విద్యను అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నామ మాత్రపు ఫీజులతో సేవలందిస్తున్న తమ పాఠశాను దీవించడానికి 2012 జనవరి 25న రాకేష్ శర్మ స్వయంగా విజయవాడలోని తమ పాఠశాలకు విచ్చేశారని తెలిపారు. తమ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. భవిష్యత్‌లో కూడా మరింత మందికి విద్యాసేవ చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. తమ పాఠశాలను 38 ఏళ్లుగా ఆదరిస్తూ, సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ ఎన్.వి.రావు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాకేష్ సర్వీస్ సొసైటీ కోశాధికారి చాపరాల విజయలక్ష్మి, ప్రభుత్వ ఉపాధ్యాయిని ఎన్.రేణుకాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సుల సమస్యలను పరిష్కరించాలి

గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు మంజులాదేవి



ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలో 24 గంటలు నర్సులే విధులు నిర్వహిస్తున్నారని, అయినా నర్సులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డి. మంజులా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీన అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులతో పాటు నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరం థీమ్ మా నర్సులు మన భవిష్యత్తు అని ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సింగ్ (ఐసిఎన్) ప్రకటించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య శాలల్లోని నర్సులు పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ముగ్గురు స్టాఫ్ నర్సులను 143 జివో ప్రకారం నియమించారన్నారు. దీని వల్ల నర్సులకు అన్యాయం జరుగుతుందన్నారు. ముగ్గురులో ఒకరు మెడికల్ లీవ్‌లో , మెటర్నటీ లీవ్, ఏదో ఒక లీవ్‌లోకి వెళ్లినపుడు ఉన్న ఇద్దరిలో ఒకరు 12 గంటలు మరొకర 12 గంటలు విధులు నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. ఈసమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే కాంట్రాక్టు నర్సులను వెంటనే క్రమబద్దీకరించాలని, సుమారు 13 ఏళ్ల క్రిందట రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ తీశారని, తరువాత ఎటువంటి రెగుల్యర్ రిక్రూట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రెగ్యులర్‌రిక్రూట్‌మెంట్ నర్సులకు కల్పించాలని కోరారు. స్టాఫ్ నర్సెస్‌కి హెడ్ నర్సు పదోన్నతి రావడానికి 30 సంవత్సరాలు పడుతుందని కొంత మంది హెడ్‌నరఉస,స్టాఫ్ నర్సు ఒక పదోన్నతితోనే పదవీ విరమణ పొందుతున్నారన్నారు.కావున నర్సింగ్ ఆఫీసర్లుకు 15 సంవత్సరాలకే పదోన్నతులు కల్పించాలని కోరారు.

14న సరిగమప గ్రాండ్ ఫినాలే

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రతిఒక్కరూ అభిమానించే జీ తెలుగులో ఈ నెల 14వ తేదీన సరిగమప సంగీత కార్యక్రమం గ్రాండ్ ఫినాలే జరుగుతుందని ఛానల్ ప్రతినిధి ఈశ్వర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టైటిల్ విన్నర్ కోసం జరిగే ఈ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు. గత కొన్ని నెలలుగా సంగీత కార్యక్రమంలో అలరించిన ఈ కార్యక్రమం ఫైనల్‌లో ఎంతో మంది సంగీత ప్రియులతో పాటు పలువురు ప్రముఖులు కూడా పాల్గొంటారని తెలిపారు.

ఉయ్యాల శ్రీనివాస్‌కు నివాళి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఉయ్యాల శ్రీనివాస్ చూపించిన బాటలో నడవాలని ఎంసిపిఐ (యు) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎస్.కె. ఖాదర్ బాషా తెలిపారు. 55వ డివిజన్‌లో ఎంసిపిఐ(యు) ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి ఉయ్యాల శ్రీనివాస్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి భూపతి లీలా, ఎండీ గాలిబ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ ఎంసిపిఐ(యు) పార్టీని విజయవాడలో తీసుకొని వచ్చి పరిచయం చేసిన వ్యక్తి శ్రీనివాస్ అన్నారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఓంకార్, బీఎన్ రెడ్డి చూపించిన బాటలో నడిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాని, ఎండి మక్‌బుల్, అంజాద్ బాషా, ఖుర్షీద్ అన్వర్ పాల్గొన్నారు.

షేక్ రాజా ఆసుపత్రిలో సదుపాయాలు మెరుగుపర్చాలి

సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు వినతి


వినతిపత్రం ఇస్తున్న సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి నందు వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని సిపిఎం నాయకులు గురువారం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నాగార్జునకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం ఫ్లోర్ లీడర్, పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్యబాబు మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాలను మినీ జనరల్ హాస్పటల్‌గా వంద పడకలు అభివద్ధి చేయాలని కోరారు. నగరపాలక సంస్థ నుండి ఏపీ వైద్య విధాన పరిషత్‌కి ఆసుపత్రి బదలాయింపు జరిగిన ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండడం లేదని, తగినంత మంది వైద్యులను సిబ్బందిని నియమించాలని కోరారు. మందులు కోసం రోగులు మండుటెండలో నిలబడి ఇబ్బందులకు పాలవుతున్నారని, వెంటనే నీడ కల్పించే విధంగా షెడ్డు ఏర్పాటు చేయాలని, రోగ నిర్ధారణ కోసం ఎక్స్‌రే, స్కానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సూరిబాబు, నాయకులు వైకష్ణ, ఏసు తదితరులు పాల్గొన్నారు.



అన్నప్రసాదం పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం మహామండపం 2వ అంతస్తు నందు ప్రతిరోజూ జరుగు అన్నదానం కార్యక్రమంను గురువారం ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించారు. అన్నప్రసాదం స్వీకరిస్తున్న పలువురు భక్తులను చైర్మన్ అన్నదానం మరియు ఏర్పాట్లపై అభిప్రాయాలు అడుగగా భక్తులు అందరూ సంతప్తిని వ్యక్తపరిచారు. అన్నదానం సిబ్బందితో మాట్లాడి అన్నదాన కార్యక్రమం గురించి వివరములు తెలుసుకుని, అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. దుర్గమ్మను తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

ప్రయివేటు పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రయివేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశానికి రెండో విడత అడ్మిషన్లను ప్రారంభించారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకోవచ్చని ఇండస్ యాక్షన్ సహ వ్యవస్తాపకుడు తరుణ్ చెరుకూరి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశ జరిగిన ఆన్‌లైన్ లాటరీ అడ్మిషన్లలో 12వేల మంది విద్యార్థులు తమకు నచ్చిన ప్రయివేట్ పాఠశాలల్లో అడ్మిషన్ పొందారని తెలిపారు. మొదటి దశలో ఏకారణం చేతనైనా ధరఖాస్తు చేసుకోలేకపోయిన తల్లిదండ్రులు తమ ధరఖాస్తులను మళ్లీ సమర్పించవచ్చని తెలిపారు. సమీపంలోని సచివాలయం, మీ సేవా కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాల లేదా ప్రయివేటు పాఠశాలలు, ఎంఇవోల సహాయంతో కూడా ధరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు పంపాలన్నారు. ఇతర వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబరు 14417 ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.